14.06_Thur-Tharanam 1-8.qxd 6/13/2024 8:43 PM Page 1




www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**శుక్రవారం జూన్ 14 ,2024**

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - గ్రీష్మ
ఋతువుజ్యేష్ఠ మాసం - శుక్ల పక్షం
తిథి:అష్టమి రా10.53 వరకువారం:శు
క్రవారం(భృగువాసరే)నక్షత్రం:ఉత్తర పూర్తి
యోగం:సిద్ధి రా7.12 వరకుకరణం:విష్టి ఉ9.54 వరకు
తదుపరి బవ రా10.53 వరకువర్జ్యం:మ12.56 - 2.42
దుర్ముహూర్తము:ఉ8.05 - 8.57 మరల మ12.26 -
1.18అమృతకాలం:రా11.34 - 1.20
రాహుకాలం:ఉ10.30 - 12.00
యమగండ/కేతుకాలం:మ3.00 - 4.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 243 వైఎస్ఆర్/కడప శుక్రవారం 14 జూన్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 243 YSR/KADAPA Friday 14 June 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# తిరుమల నుంచే ప్రక్షాళన:

## ఏపీ సీఎం చంద్రబాబు

తిరుమల: జూన్ 13. (తరణం బ్యూరో)గతంలో ఎన్నో ఎన్నికలు చూశామని.. ఈసారి ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఘన విజయం సాధించామని చెప్పారు.కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో తెలుగుజాతి అత్యున్నత స్థాయిలో ఉండాలని చంద్రబాబు ఆకాంక్షించారు. అలిపిరి వద్ద క్లైమోర్ మైన్స్ దాడి జరిగినప్పుడు ప్రాణాలతో బయటపడ్డానని.. శ్రీ వేంకటేశ్వరస్వామే తనను కాపాడారన్నారు. రాష్ట్రానికి, తెలుగుజాతికి తాను చేయాల్సింది గుర్తించి స్వామి ప్రాణభిక్ష పెట్టారన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించడమే తమ ధ్యేయమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా మార్చాలన్నారు. ఉదయం నిద్రలేస్తూనే నిండు మనసుతో ఒక్క నిమిషం శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తుంటానని తెలిపారు. కుటుంబ వ్యవస్థ మనకు పెద్ద సంపదని.. ఎనర్జీని రీఛార్జ్ చేస్తుందన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా పంచుకునే భాగస్వాములు ఉంటారని చెప్పారు. తాను జైల్లో ఉన్నప్పుడు కుటుంబసభ్యులు అండగా నిలబడ్డారని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. శీవారికి అపచారం చేస్తే శిక్ష తప్పదు"1995లో ఉమ్మడి రాష్ట్రంలో తొలిసారి సీఎం అయినంత వరకు పాలన సచివాలయానికే పరిమితమై ఉండేది. ఆ తర్వాత ప్రక్షాళన చేశాం. సరికొత్త పాలన ప్రారంభించాం. వెంకన్న ఆశీస్సులతో ఆర్థిక సంస్కరణలు అమలు చేశాం. సంపద సృష్టించాలి.. దాన్ని పేదలకు పంచాలి. గత ఐదేళ్లు ప్రజలు భయపడిపోయారు. వారిపై అపారమైన గౌరవం ఉంది.. రుణపడి ఉన్నా. ఐదు కోట్ల మందికి ప్రతినిధిని. రాజకీయ పార్టీలు, నేతలు, మీడియా ప్రతినిధులు క్షోభ అనుభవించారు. పరదాలు, చెట్లు కొట్టడంలాంటివి ఇకపై ఉండవు. నేరస్థులను సహించేది లేదు. తిరుమలలో గంజాయి, మద్యం విచ్చలవిడిగా లభ్యమయ్యేలా చేశారు. శ్రీవారికి అపచారం చేస్తే శిక్ష తప్పదు. కక్ష



సాధింపులు ఉండవుప్రజా పాలన ప్రారంభమైంది. ప్రక్షాళన తిరుమల నుంచే ప్రారంభం కావాలి. ప్రసాదాలు, తిరుమల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర ప్రజలందరికీ మంచి చేయడమే లక్ష్యం. అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు ప్రజలూ మమేకం కావాలి. నష్టపోయిన, ఇబ్బంది పడిన వర్గాలను ఆదుకోవాలి. రాజధాని అమరావతి, పోలవరం పడకేశాయి.. వాటిని పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తాను. కక్ష సాధింపులు ఉండవు. తితిదేను ప్రపంచంలోనే ఉత్తమంగా తీర్చిదిద్దుతాం. ప్రపంచ వ్యాప్తంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. నా కుటుంబానికి నేనేమీ ఇవ్వాల్సిన అవసరం లేదు. రాజకీయాలపై ఆధారపడకూడదన్న ఉద్దేశంతో వారికి వ్యాపారం ఏర్పాటు చేశా. ఇంతకు ముందు కుటుంబానికి సమయం కేటాయించలేదు.. ఇప్పుడు కేటాయిస్తా" అని చంద్రబాబు అన్నారు.

# తిరుమల శ్రీవారి సేవలో సీఎం చంద్రబాబు కుటుంబం





తిరుమల: జూన్ 13 (తరణం బ్యూరో)ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆయనకు తితిదే జేఈవో గౌతమి, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.దర్శనానంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం అందజేశారు. అఖిలాండం వద్ద చంద్రబాబు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. తిరుమల పెద్ద జీయర్ మఠానికి వెళ్లి ఆశీర్వచనం తీసుకున్నారు. చంద్రబాబు వెంట ఆయన సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాంశ్ ఉన్నారు. సీఎంను చూసేందుకు వైకుంఠం క్యూకాంప్లెక్స్ వద్దకు తెదేపా కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చారు.బు కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆయనకు తితిదే జేఈవో గౌతమి, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.దర్శనానంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం అందజేశారు. అఖిలాండం వద్ద చంద్రబాబు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. తిరుమల పెద్ద జీయర్ మఠానికి వెళ్లి ఆశీర్వచనం తీసుకున్నారు. చంద్రబాబు వెంట ఆయన సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాంశ్ ఉన్నారు. సీఎంను చూసేందుకు వైకుంఠం క్యూకాంప్లెక్స్ వద్దకు తెదేపా కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చారు.

# యడియూరప్పను అరెస్టు చేయవచ్చు:

## కర్ణాటక మంత్రి

ఇంటర్నెట్‌డెస్క్: జూన్ 13 (తరణం బ్యూరో)కర్ణాటక భాజపా అగ్రనేత బీఎస్ యడియూరప్ప ను పోక్సో కేసులో అవసరమైతే అరెస్టు చేసే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర హోంశాఖ మంత్రి జి.పరమేశ్వర గురువారం వెల్లడించారు.సీఐడీ దీనిపై నిర్ణయం తీసుకొంటుందని పేర్కొన్నారు. బుధవారం అధికారులు ఆయనకు సమన్లు పంపించారు. దీనికి ఆయన నుంచి సమాధానం వచ్చింది. ప్రస్తుతం దిల్లీలో ఉండటంతో జూన్ 17వ తేదీన సీఐడీ ముందు హాజరవుతానని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలు ప్రారంభం కావడానికి కొద్దిరోజుల ముందు యడియూరప్పపై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. 17 ఏళ్ల బాలికపై ఆయన లైంగిక దాడికి పాల్పడినట్లు వాటి సారాంశం. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం.. మోసం కేసులో సాయం చేయాలంటూ బాధితురాలు, ఆమె తల్లి యడియూరప్పను అభ్యర్థించారు. అయితే తన కుమార్తెను ఆయన బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోక్సో కేసు నమోదైంది. ఆ కేసును సీఐడీ దర్యాప్తు చేస్తోంది. అయితే ఆరోపణలు చేసిన మహిళ.. ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. ఇదిలాఉంటే.. బాధితురాలు, ఆమె తల్లి వాంగ్మూలాలను సీఐడీ ఇదివరకే రికార్డు చేసింది.యడియూరప్ప కర్ణాటకకు 2008-2021 మధ్య నాలుగు సార్లు సీఎం



పదవిలో సేవలు అందించారు. ఆయన 2021లో సీఎం పదవికి చివరిసారిగా రాజీనామా చేశారు. ఆయన తర్వాత ఆ పదవిలోకి బసవరాజ్ బొమ్మై వచ్చారు. మరోవైపు యడియూరప్పకు రాష్ట్ర పార్టీ బాధ్యతలు అప్పగించారు. అనంతరం ఆయన్ను కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యుడిగా నియమించారు. గతేడాది నవంబరులో రాష్ట్ర పార్టీ బాధ్యతలను హైకమాండ్ ఆయన కుమారుడు విజయేంద్రకు అప్పగించింది.

# మెట్లపైనే కాలిపోయిన మృతదేహాలు... కువైట్ అగ్నిప్రమాదం

దిల్లీ: జూన్ 13 (తరణం బ్యూరో)కువైట్ లోని మంగాఫ్‌లో ఉన్న భవనంలో జరిగిన ఘోర అగ్నిప్రమాద ఘటన మృతుల్లో 42మంది భారతీయులు ఉన్నారు. వారి మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోయాయి.దాంతో వాటి గుర్తింపు కోసం డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నారని కేంద్రమంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు. "మృతులను గుర్తించిన వెంటనే.. వారి బంధువులకు సమాచారం అందిస్తాం. మన వాయుసేన విమానం ఆ మృతదేహాలను స్వదేశానికి తీసుకువస్తుంది" అని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మరికొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. మెట్లపై కాలిపోయిన మృతదేహాలు కనిపించాయని స్థానిక మీడియా వెల్లడించింది. కొందరు ప్రాణాలు కాపాడుకునేందుకు కిటికీలో నుంచి దూకి గాయపడ్డారని పేర్కొంది. తలుపుకు తాళం వేసి ఉండటంతో వారు భవనం పైభాగానికి వెళ్లలేకపోయినట్లు పేర్కొంది.ఈ ఘటనపై విదేశాంగమంత్రి ఎస్ జై శంకర్.. కువైట్ ప్రభుత్వంతో మాట్లాడారు. అగ్నిప్రమాద మృతులను సాధ్యమైనంత త్వరగా వెనక్కి పంపేలా చూడాలని కోరారు. అలాగే గాయపడినవారికి వైద్యసహాయం అందుతోందని చెప్పారు. మంగాఫ్‌లో ఉన్న అల్-మంగాఫ్ అనే ఆరు అంతస్తుల భవనాన్ని ఎన్‌బీటీసీ అనే కంపెనీ అద్దెకు తీసుకుంది. అందులో 195 మంది కార్మికులు నివసిస్తున్నారు. వారు నిద్రిస్తున్న సమయంలో వంట గదిలో చెలరేగిన మంటలు క్షణాల్లో భవనం మొత్తం వ్యాపించడంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 49 మంది ప్రాణాలు విడిచారు. ఈ ఘటన నేపథ్యంలో విదేశాల్లో నివసిస్తోన్న భారతీయుల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కాంగ్రెస్ కోరింది. పని ప్రదేశాల్లో మెరుగైన వసతులు కల్పించేలా బిల్లు తీసుకురావాలని డిమాండ్ చేసింది.కువైట్‌లో



భారీ అగ్నిప్రమాదం.. 49 మంది దుర్మరణంఈ ప్రమాదంపై కువైట్ మంత్రి మాట్లాడుతూ.. కంపెనీ, భవన యజమానుల అత్యాశవల్లే ఈ పరిస్థితి తలెత్తిందని విమర్శించారు. ఆ భవనాన్ని ఎన్‌బీటీసీ సంస్థ అద్దెకు తీసుకుంది. వారికి కనీస సౌకర్యాలు కల్పించకుండానే అక్కడ కార్మికులను ఉంచింది. ఫలితంగా 49 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 21 మంది కేరళ, ఐదుగురు తమిళనాడుకు చెందినవారిగా గుర్తించారు.

# దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెంచుతాం:

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



దిల్లీ: జూన్ 13. (తరణం బ్యూరో)మోదీ హయాంలో కోతలు లేకుండా విద్యుత్ అందిస్తున్నామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అధికంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు.దిల్లీలో గురువారం ఆయన కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "మనం ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకుంటున్నాం. రానున్న రోజుల్లో దిగుమతి తగ్గించి దేశీయంగా ఉత్పత్తి పెంచుతాం. ఖనిజాల అన్వేషణ, తవ్వకాల ద్వారా ఉపాధి కల్పనకు కృషి చేస్తాం. బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖల అధికారులు ఒక బృందంగా నిబద్ధతతో పనిచేస్తాం" కిషన్‌రెడ్డి చెప్పారు.బండి సంజయ్ బాధ్యతల స్వీకరణకేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించారు. దిల్లీలోని హోంశాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

# తూర్పుపూండ్ల లో ఇరువర్గాల మధ్య కర్షణ







నెల్లూరు జూన్ 13(తరణం బ్యూరో )సైదాపురం మండలంలో రాజకీయ కక్షలు పురివిప్పాయి..ఎన్నికలు ముగియడంతో అక్కడక్కడా ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు ఘర్షణలకు దిగుతుండడంతో పలువురు తీవ్రంగా గాయపడుతున్నారు. ఈ క్రమంలో భాగంగా తూర్పుపూండ్ల గ్రామంలో తెలుగుదేశం, వైకాపా కార్యకర్తలు కత్తులు, కర్రలతో తెగబడడంతో పలువురికి రక్త గాయాలయ్యాయి.సైదాపురం మండలంలోని తూర్పుపూండ్ల గ్రామంలో టిడిపి, వైకాపా కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.. కత్తులు, కర్రలతో ఒకరిపై మరొకరు తెగబడడంతో పలువురికి తీవ్ర రక్త గాయాలయ్యాయి. తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు గ్రామంలో విజయోత్సవ సంబరాలు జరుపుకుంటుండగా.. ప్రధాన పార్టీలకు చెందిన కార్యకర్తల మధ్య వివాదం చోటు చేసుకుంది. ఈ వివాదం కాస్తా ముదరడంతో దాడులకు పాల్పడ్డారు. ఈ దాడుల్లో టిడిపి, వైకాపాకు చెందిన వారు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. గాయపడ్డ క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గూడూరులోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. ఈ మేరకు సైదాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తూర్పుపూండ్ల గ్రామంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ సంఘటనపై ఆరా..

### డీజే, ట్రాక్టర్ ను పరిశీలించిన ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్



నెల్లూరు జూన్ 13(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని తూర్పుపూండ్ల గ్రామంలో జరిగిన రాజకీయ దాడుల్లో పలువురికి రక్తగాయాలతోపాటు ఆస్తి నష్టం జరిగింది. క్షతగాత్రులు గూడూరులోని ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నెల్లూరు జిల్లా ఎస్పీ ఆరిప్ హాఫీజ్ గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు.సైదాపురం మండలంలోని తూర్పుపూండ్ల గ్రామంలో బుధవారం రాత్రి టిడిపి, వైకాపా వర్గీయులు దాడులకు తెగబడ్డారు.. కూటమి విజయం సాధించడంతో... టిడిపి నాయకులు విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న సమయంలో టిడిపి, వైకాపా కార్యకర్తల మధ్య వివాదం చోటు చేసుకుంది.. ఈ వివాదం కాస్తా ముదరడంతో కత్తులు, కర్రలతో దాడులకు తెగబడ్డారు.దీంతో ఇరు వర్గాల వారికి రక్త గాయాలయ్యాయి. అదే సమయంలో టిడిపి వారికి చెందిన డీజేకు వ్యతిరేక వర్గీయులు నిప్పంటించారు. అలాగే వైకాపాకు చెందిన ట్రాక్టర్ కు మరో వర్గం వారు నిప్పంటించడంతో అవి కాలి బూడిదయ్యాయి.. గాయపడ్డ క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గూడూరులోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలందించారు. ఈ విషయం తెలుసుకున్న నెల్లూరు జిల్లా ఎస్పీ ఆరిప్ హాఫీజ్ తూర్పు పూండ్ల గ్రామానికి చేరుకుని వివరాలు ఆరా తీశారు.కాలిపోయిన ట్రాక్టర్,డీజేను ఆయన పరిశీలించారు.జరిగిన సంఘటనపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మళ్ళీ దాడులు జరగకుండా ఉండేందుకు గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. దాడులకు పాల్పడ్డ వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన పోలీసులకు సూచించారు. ఎస్పీ వెంట డీ.ఎస్పీ కోటారెడ్డి, సీఐ సుబ్రమణ్యం, స్పెషల్ బ్రాంచి సీఐ రామక్రిష్ణ.ఎస్ఐ విజయకుమార్,సిబ్బంది ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



అన్నమయ్య జూన్ 13( తరణం బ్యూరో)లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారి ఆధ్వర్యంలో రాయచోటి వాస్తవ్యులైన నాగరాజు కుమార్తె మనస్వి ద్వితీయ పుట్టినరోజు సందర్భంగా గురువారం బండపల్లి లో వద్ద ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేసినట్టు ట్రెజరర్ లయన్ హరీష్ చంద్ర తెలిపారు.ఈ కార్యక్రమంలో దాత నాగరాజు మాట్లాడుతూ తన కుమార్తె జన్మదిన వేడుకలను వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఏదైనా అవసరం ఉంటే క్లబ్ వారు తనని సంప్రదిస్తే తన వరకు చేయగలిగిన సహాయం క్లబ్ కి అందజేస్తామని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో బజాజ్ కలెక్షన్ చౌవాకుల మదన్మోహన్. వరలక్ష్మి,నాగేష్ , వెంకటరమణ,నారాయణమ్మ,మౌనిక,సుప్రియ , ఆశ్రమ మేనేజర్ వెంకటసుబ్బయ్య ,దేవా , ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి సత్య కుమార్ ను కలిసి సన్మానం.

### బిజెపి రాజంపేట పార్లమెంటు జిల్లా ప్రదాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్.



మదనపల్లి జూన్ 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ధర్మవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర మంత్రి సత్య కుమార్ ను మర్యాద పూర్వకంగా కలసి బిజెపి రాజంపేట పార్లమెంటు జిల్లా ప్రదాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గురువారం విజయవాడలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సత్య కుమార్ ను దుశ్యాలువ, పుష్ప గుచ్చం తో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా యల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబునాయుడు సత్య కుమార్ కు మంత్రి మండలిలో చోటు కల్పించడం తో మదనపల్లె అభివృద్ధికి బాటలు వేస్తారని పేర్కొన్నారు. మదనపల్లెకు సత్య కుమార్ కు ఎంతగానో విడదియ్య రాని అనుబంధం కలిగి వున్నారని గుర్తు చేశారు. అలాగే మదనపల్లె నియోజక వర్గం అభివృద్ధి కి సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరుకొనే సత్య కుమార్ ను బిజెపి ఎమ్మెల్యేగా గెలిపించడం, మంత్రి మండలి లో అవకాశం రావడం తో రాష్ట్ర ప్రజల కు మంచి జరుగు తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మంత్రి సొంత నియోజక వర్గం ధర్మవరం తోపాటు మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారన్నారు. అదే విధంగా రాష్ట్రంలో కొలువు దీరిన బిజెపి, టిడిపి, జనసేన కూటమి నూతన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు, బిజెపి మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినసత్య కుమార్ యాదవ్ కు కలిసిన ఓసూరి కిరణ్.



మదనపల్లి జూన్ 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినరాయలసీమ ముద్దుబిడ్డ సత్య కుమార్ యాదవ్ ను విజయవాడలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఓసూరి కిరణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. గురువారం ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాయల సీమ స్థితిగతులు తెలిసిన మరియు విద్యార్థి పరిషత్ నాయకుడిగా జీవితాన్ని ప్రారంభించి వెంకయ్య నాయుడు వ్యక్తిగత కార్యదర్శిగా మరియు ఉపరాష్ట్రపతికి ప్రత్యేక అధికారిగా సేవలందించడం తో పాటు పార్టీలో పార్టీ అధికార వ్యవస్థలో భాగస్వాము లుగా సేవలందించారని గుర్తు చేశారు. సత్య కుమార్ రాయలసీమ ప్రాంతంలో ఉన్న కరువు గురించి, పరిశ్రమల స్థాపన గురించి పెండింగ్ లోవున్న సాగునీటి ప్రాజెక్టులు, యువత ఉపాధి కోసం స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి చొరవ తీసుకోవాలని, త్వరలోనే రాయలసీమ పర్యటన చేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఓసూరి కిరణ్ కుమార్ కోరడం జరిగింది.

# క్షయు నిర్మూలనకు బిసిజి టీకా సురక్షితం.

### ప్రజలు అందరు సద్విని యోగం చేసుకోవాలి.

### అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.శైలజ.



మదనపల్లి జూన్ 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లాలో 2025 నాటికి టిబి నివారణే లక్ష్యం గా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బిసిజి టీకా తో క్షయ వ్యాధి ని పూర్తిగా నిర్మూలించవచ్చునని, ఈ టీకా ఎంతో సురక్షితమనిఅధనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా శైలజ మరియు మదనపల్లి డిప్యూటీ డి.ఎమ్.ఎచ్.ఓ డా లక్ష్మీ లు స్పష్టం చేశారు. గురువారం బిసిజి టీకా కార్యక్రమం పైన ఆరోగ్య సిబ్బంది, ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని ఆరోగ్య కార్యకర్తల కు సూచించారు. బిసిజి టీకా కార్యక్రమాన్ని పరిశీలించ దానికి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు దొంతి వీధి, త్యాగరాజ వీధి మరియు ప్రశాంత్ నగర్, ప్యారానగర్ సచివాయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్రాలలో వాక్సిన్ నిల్వ కేంద్రాలను మరియు ల్యాబ్ ను పరిశీలించి టిబి కేసుల టెస్టింగ్ ను పెంచాలని ఆదేశించారు. అలాగే ప్రశాంత్ నగర్ , ప్యారా నగర్ సచివాలయాల్లో వాక్సిన్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతున్నదని సంబంధిత ఆరోగ్య సిబ్బంది ని అడిగి తెలుసుకొన్నారు. సిబ్బంది వాక్సిన్ ఏ విధంగా వేయాలి, ఎవరికి వేయాలి, లబ్ధిదారులను ఏ విధంగా గుర్తించాలి, ఎలా అవగాహన కలిగించాలి, వాక్సిన్ ప్రాముఖ్యత ను మరియు ఆరు కేటగిరీల ను సిబ్బందికి వివరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి డాక్టర్లు మాట్లాడుతు 18 సంవత్సరాలు పైబడి 5 సంవత్సరాల లోపు క్షయ కోరకు మందులు మింగి టిబి వ్యాధి నయం అయిన వారికి, క్షయవ్యాధిగ్రస్థుల కుటుంబ సభ్యులకు, మధుమేహ వ్యాధి గ్రస్థులకు, ధూమపానం సేవించే వారికి, 60 సంవత్సరాలు పై బడి వయస్సు కలవారికి బిసిజి టీకా ను అన్ని సచివాలయాల్లో ప్రతి సోమవారం మరియు గురువారం 3 నెలలు పాటు ప్రత్యేక శిక్షణ పొందిన ఆరోగ్య సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, గ్రామ పంచాయితీ అధికారులు, అంగన్వాడీ సిబ్బంది , టిబి ఛాంపియన్ల సమన్వయం చేసుకొని టీకా ప్రాముఖ్యత ప్రజలకు తెలియచేసి వాక్సిన్ కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు. డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ఓ డా. లక్ష్మీ మాట్లాడుతు ప్రతి సోమవారం మరియు గురువారం ఒక్కొక్క సచివాలయంలో 70 నుంచి 100 మందికి ఈ బిసిజి టీకా ను వెపించా లన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించని ఆరోగ్య సిబ్బంది మీద క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఏమైనా సందేహాలు ఉంటే మీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులకు ఇతర సూపర్ వైజర్ లకు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు డా. సల్మాన్, డా.రెడ్డి మోహిత్ గౌడ్ , సూపర్ వైజర్ మహి, జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చెన్నా రెడ్డి, మదనపల్లె టిబి విభాగం సిబ్బంది ప్రభాకర్, శాంతి, సుశీల, వనజకుమారి, హకీమ్, కమర్ వల్లి మరియు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కువైట్ లో మృతిచెందిన భారతీయ కుటుంబాలను ఆదుకోండి

### -భారత ప్రభుత్వానికి ఆర్ సి పి నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ విజ్ఞప్తి.




కడప, చిన్న చౌక్, జూన్ -13-(తరణం విలేఖరి)-కుటుంబ పోషణకోసం సొంతఊరిని, అయినవారిని వదులుకొని దేశంకాని దేశానికి వలస కార్మికులుగావెళ్లి బ్రతుకులీడుస్తున్న వారి బతుకులపై అగ్నిప్రమాదం వెంటాడి చితిమంటలకు చేర్చిందని, దీనిద్వారా వారికుటుంబాలు అగాధంలోకి నెట్టివేయబడ్డాయని వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ కోరారు. గురువారం ఆర్సిపి కార్యాలయమందు నగరకమిటీ సభ్యులు రవితోకలిసి ఆయన మాట్లాడుతూ కోటిఆశలతో కుటుంబాలను పోషించుకోవాలని పొట్టచేత పట్టుకుని పనికోసం కువైట్ కి వెళుతున్నారని అలాంటివారు తిరిగిరాని లోకాలకు వెళితే కుటుంబ సభ్యులకు దిక్కెవరని ఆయన చింతించారు. అగ్ని ప్రమాదంలో మృతిచెందిన వారికి రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ (ఆర్ సి పి) ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నదని, వారి కుటుంబాలకు భారతప్రభుత్వం పెద్దమొత్తంలో నష్టపరిహారాన్ని అందజేయాలని ఆయన కోరారు.

# "మా ఆరాధ్య దైవం జనసేనానికి జయహో... డిప్యూటీ సీఎం గారికి ఇవే మా శుభాకాంక్షలు.!

### - జనసేన పార్టీ తాలుకా నాయకులు బి సి నాగరాజు.




కర్నూల్ జూన్ 13 తరణం బ్యూరో నేడు గురువారం ఎమ్మిగనూరు పట్టణంలో తాలుకా జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా" వికలాంగుల సంక్షేమ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ"(జేఏసీ) అధ్యక్షులు బి సి నాగరాజు ఆధ్వర్యంలో జనసేనాధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచినందుకు మరియు రాష్ట్ర క్యాబినెట్ డిప్యూటీ సీఎం గా ప్రమాణ స్వీకారం చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తు ఎమ్మిగనూరు తాలుకా జనసేన పార్టీ తరఫున పట్టణంలోని పురవీధుల గుండా జనసైనికులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, అలాగే సోమన్న సర్కిల్ వద్ద పవన్ కళ్యాణ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం, బాణసంచా పేలుళ్లు నిర్వహించారు, తదనంతరం జెఎస్పి నాయకులు బి సి నాగరాజు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మా ఆరాధ్య దైవం, జనసేనాధినేత-శ్రీ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం లో అత్యధిక మెజార్టీతో గెలవడమే కాక నిన్న రాష్ట్ర క్యాబినెట్ డిప్యూటీ సీఎం గా ప్రమాణ స్వీకారం చేసినందుకు మా మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ కు, జనసైనికులకు చాలా ఆనందంగా ఉందని, కొన్ని సంవత్సరాలుగా మేము ఎదురుచూస్తున్న మా కళ్ళల్లోని కళ నెరవేరిందని ఇందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని అలాగే ఎన్డీఏ కూటమి భాగస్వామ్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి జయ నాగేశ్వర్ రెడ్డి గారు గెలుపొందినందుకు వారికి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని పేర్కొన్నారు, ఇక ఈ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన సంక్షేమాభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు, అలాగే పవర్ స్టార్ కల్గట్ల రాజు మాట్లాడుతూ రాబోయే 2029లో మా పవన్ కళ్యాణ్ రాష్ట్ర సీఎం అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు తాలుకా జనసేన పార్టీ నాయకులు పుల్లన్న, గుడికల్ రామకృష్ణ, ఇందిర నగర్ ప్రసాద్, క్రిష్ణ, రాజశేఖర్ గౌడ్, కొండయ్య, కుళ్ళురు వెంకటేశ్వర్లు, ఈశ్వర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘణంగా అమ్మచెరువు మిట్ట గంగమ్మ జాతర.

### కృతజ్ఞతలు తెలిపిన వెలుగు కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి.





మదనపల్లి జూన్ 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లి పట్టణం అమ్మ చెరువు మిట్ట నందు వెలిసిన గంగమ్మ ఆలయం లో జాతర వేడుకలు ఘణంగా జరిగాయి. ఈ వేడుకలను విజయ వంతంగా నిర్వహించిన జాతర నిర్వహకులకు వెలుగు సంస్థ ల కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.గంగమ్మ జాతరను ఎంతో ఘనంగా నిర్వహించి, జాతరను విజయవంతం చేసిన ఆలయ కమిటీ సభ్యులకు, కార్యకర్తలకు, వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి అభినందనలు తెలియ జేశారు. అమ్మచెరువు మిట్ట నందు గల గంగమ్మ జాతరను పురస్క రించుకుని బుధవారం తెల్ల వారు జామున ప్రత్యేక వాహనంలో గంగమ్మ ను వెలుగు సంస్థలోని పిల్లలు, వృద్ధుల వద్దకు తీసుకు వచ్చి పూజలు నిర్వహించి అక్కడ ఉన్న పిల్లలకు, వృద్ధులకు, సిబ్బందికి తీర్థ ప్రసాదాలు అందజేసి వేడుకలను భక్తి శ్రద్ధ లతో ఘనంగా నిర్వహించి, ఎటువంటి అవాంతరాలు లేకుండా గంగమ్మ జాతరను విజయవంతం చేసిన ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు కంచర్ల మల్లికార్జున నాయుడు, వై. శ్రీనివాసులు , డాన్స్ రెడ్డెప్ప, రమణ , శివన్న , నాగేంద్ర, మణి, శ్రీ రాములు, రమేష్, ధన రాజు, శంకర, లక్ష్మీ నారాయణ, సుధాకర్ నాయుడు, రవి, ఆనంద్ తదితరులకు వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి , సిబ్బంది, వృద్ధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

# అక్రమ గనులపై అధికారులు నిఘా..

### అక్రమ తవ్వకాలపై వివరణ ఇవ్వాలంటూ సంబంధిత యాజమాన్యానికి నోటీసులు










నెల్లూరు జూన్ 13(తరణం బ్యూరో )రాష్ట్రంలో ప్రభుత్వం మారింది..గనుల అక్రమ తవ్వకాలపై అధికారులు నిఘా పెంచారు..దీంతో కొందరి నాయకుల దందాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఈ క్రమంలో భాగంగా రాపూరు మండలంలోని పులిగిల పాడు ప్రాంతంలో క్వారీలపై అధికారులు కొరడా ఝుళిపించారు.అక్రమ తవ్వకాలపై వివరణ ఇవ్వాలంటూ సంబధిత యజమానికి అధికారులు నోటీసులు జారీ చేశారు.రాపూరు మండలంలోని పులిగిలపాడు ప్రాంతంలో మూడు క్వారీలు ఉన్నాయి. అనుమతి తీసుకున్న ప్రాంతంలో కాకుండా.. బయట ప్రాంతంలో కంకర తవ్వకాలు చేపట్టారు. దీనిపై ఫిర్యాదులు వెళ్ళడంతో మూడేళ్ళ కిందట విచారణ చేపట్టారు. మూడు క్వారీల్లో 3.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఖనిజాన్ని నిర్దేశిత ప్రాంతంలో కాకుండా బయట తవ్వినట్లు అధికారులు గుర్తించారు. అప్పట్లో వైకాపా నాయకుడు వైవి రామిరెడ్డికి 75 కోట్ల రూపాయల జరిమానా విధించారని సమాచారం. అయినప్పటికీ అక్రమ తవ్వకాలు యదేచ్ఛగా జరుగుతున్నాయని తెలుసుకున్న భూగర్భ గనుల శాఖ అధికారులు ప్రత్యేక ధ్రుష్టి సారించారు. అనుమతి తీసుకున్న దానికంటే ఎక్కువ కంకర తరలించడం జరిగిందని అధికారులు గుర్తించారు. దీంతో అధికారులు.. యజమానికి నోటీసులు జారీ చేసి 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని కొరారు.

# గత ప్రభుత్వంలో నియామకమయిన వైవియు విసి,రిజిస్ట్రార్ తొలగించాలి

### -గత 5 సంవత్సరాలలో వైవియులో జరిగిన అక్రమ నియామకాలకు కారకులైనవారిపై చర్యలుతీసుకోవాలి

### -నూతనంగా రాష్ట్రమంత్రి బాధ్యతలు చేపట్టబోతున్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని విజయవాడలో కలిసి శుభాకాంక్షలు తెలిపి, వైవియు సమస్యలపై చర్చించిన పిడియస్ యు నాయకులు.



కడప, చిన్న చౌక్, జూన్ -13-(తరణం విలేఖరి)-నూతనంగా రాష్ట్రమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ లు గురువారం విజయవాడలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా అంకన్న మాట్లాడుతూ..ప్రస్తుతం యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి చింత సుధాకర్,రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్యలను గత ప్రభుత్వంలో ఆర్క్ టెక్చర్ రిజిస్ట్రార్ ఈ.సి.సురేంద్రనాథరెడ్డి అక్రమాలు సాగించేందుకు నియమించుకొన్నరన్నారు. గత 5 సంవత్సరాలలో 100 మందికిపైగా అక్రమంగా బోధనేతర సిబ్బందిని నియమించుకొని కోట్లరూపాయలు దోచుకున్నారనితెలిపారు. 5 సంవత్సరాలలో న్యాక్ అక్రిడియేషన్ కోసం జరిగిన అభివృద్ధి పనుల్లో, రోడ్లు, కంట్రోలర్ అఫ్ ఎక్షామినేషన్ సెక్షన్ లో పాత జవాబుపత్రాల అమ్మకపు టెండర్ లలోనూ, ఎగ్జామ్స్ సెక్షన్ లో విద్యార్థుల ఫీజులు కోట్ల రూపాయలు అక్రమంగా బ్యాంకుల నుండి డ్రా చేశారన్నారు. ఇంకా ఇలా ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారని, ఉన్నత స్థాయిలోవున్న యోగివేమన విశ్వవిద్యాలయంను వారి ఆర్థిక వనరుగా వాడుకున్నారుసన్నారు.వర్సిటీలో జరిగిన ప్రతి అభివృద్ధిపనిలోకూడా వాటాలు వేసుకొని దోచుకొన్నారన్నారు. అదేవిధంగా ప్రయివేట్ కళాశాలల యాజమాన్యలకు తొత్తులుగా ఉన్నారనడానికి నిదర్శనం ప్రొద్దుటూరు శ్రీ వెంకటేశ్వర డిగ్రీకళాశాల పర్మనెంట్ ఆఫ్లియేషన్ కు అర్హతలేకున్నా 99 సంవత్సరాల కళాశాల బిల్డింగ్ కు సంబందించి కోర్ట్ లో కేసునడుస్తున్నప్పటికి అనుమతించారని తెలిపారు. నిన్నటి రోజున అదే కళాశాల యూజీసి నిధులను దోచుకొనేందుకు న్యాక్ కమిటీతో నామమాత్రంగా తనిఖీకి వచ్చారని,అదేవిధంగా ప్రొద్దుటూరులో శారదా బి.ఈడ్ కళాశాలకు బిల్డింగ్ పర్మిషన్ వున్నప్పటికికూడా వైవియు సిడిసి అధికారులు లేదని అడ్మిషన్స్ కు అనుమతిలేదని పేపర్ ప్రకటనలు ఇచ్చారన్నారు.మరో వైపు జిల్లాలోవున్న బిఈడి కళాశాలల్లో బిల్డింగ్ లేకున్నా, సిబ్బంది లేకున్నా,తరగతి గదులు లేకున్నా, విద్యార్థులకు క్లాస్ లు నిర్వహించ కుండా, ఆఖరికి కళాశాల బోర్డులేకున్నా అనుమతులిచ్చి లక్షలాది రూపయాలు యాజమాన్యాలనుండి దోచుక్కున్నాకూడా వైవియు విసి చింతా సుధాకర్, రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్యకు కనిపించవని అన్నారు. వీటన్నింటిపైన విచారణ కమిటీవేసి, చర్యలు తీసుకోవాలని తక్షణమే ప్రస్తుతంవున్న విసి రిజిస్ట్రార్ లను తొలగించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు నగర నాయకులు విగ్నేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలలో ఘన ఘన మ్రోగిన బడి గంటలు



ఒంటిమిట్ట జూన్ 13 తరణం విలేఖరి సుదీర్ఘ వేసవికాలం సెలవులు అనంతరం జూన్ 13వ తేదీ నుండి పాఠశాలలు పున ప్రారంభం అయ్యాయి. ప్రతి ఏడాది జూన్ 12వ తేదీన పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆంధ్ర రాష్ట్రానికి నూతన సీఎంగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో పాఠశాలలకు సెలవును మంజూరు చేశారు. వేసవి సెలవులలో ఆటపాటలతో సంతోషంతో కాలాన్ని గడిపిన చిన్నారులు గురువారం నుండి పాఠశాల బాట పట్టారు. చిన్నారులు బోసినవ్వులు నవ్వుతూ ఆనందోత్సాహాల మధ్య పాఠశాలకు హాజరయ్యారు. పాఠశాలల పున ప్రారంభం రోజే విద్యార్థులకు స్టూడెంట్ కిడ్స్ పంపిణీ కార్యక్రమాన్ని విద్యాశాఖ అధికారులు చేపట్టారు. ఇందులో భాగంగా ఒంటిమిట్ట మండలానికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగులు, బెల్టులు అందాయి. ప్రభుత్వ భాగ్యదర్శకాలను అనుసరించి మండల పరిధిలోని పాఠశాలలకు మండల విద్యాశాఖ అధికారులు పాఠశాల పుర ప్రారంభం నాటికే ఏర్పాట్లు చేపట్టారు. పాఠశాల విద్యార్థులకు సమరూప దుస్తులు, షూస్ రావాల్సి ఉన్నది. 8 రకాల వస్తువులతో కూడిన స్టూడెంట్ కిడ్స్ ను విద్యార్థులకు పంపిణీ చేయనున్నారు. గత ప్రభుత్వం అందజేస్తున్న 'జగనన్న విద్యాకానుక' పేరున విద్యార్థులకు అందించే విద్యాకానుకను ఈసారి 'స్టూడెంట్స్ కిట్'లుగా పేరుమార్చారు. విద్యార్థులకు అందించాల్సిన మధ్యాహ్నభోజన పథకం కూడా ప్రస్తుత విద్యాసంవత్సరంలో పేరుమార్చారు. గతంలో జగనన్న గోరుముద్ద పేరుతో అమలు చేసే మధ్యాహ్న భోజనం పథకం ప్రస్తుతం 'పీఎం పోషణ గోరుముద్ద' పేరుతో అమలు చేయనున్నారు. మరోవైపు ఏ ఒక్క స్కూలులోను ఉపాధ్యాయుల కొరత లేకుండా తాత్కాలిక సర్దుబాట్లతో సమస్య పరిష్కారానికి అధికారులు ఇప్పటికే చర్యలు తీసుకున్నారు.విద్యాశాఖ అందజేస్తున్న కిట్‌లలో అన్ని సబ్జెక్టులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలతోపాటు, టోఫెల్ వర్క్‌బుక్, ఫ్యూచర్ స్కిల్స్ సబ్జెక్ట్ పుస్తకంతో పాటు 3 జతల యూనిఫాం క్లాత్, స్కూల్ బ్యాగ్, బెల్ట్, ఆక్స్‌ఫర్డ్ నిఘంటువు ఉంటుంది. పాఠశాలల్లో 1 నుంచి 5 తరగతి విద్యార్థులకు వర్క్‌బుక్స్, పిక్టోరియల్ డిక్షనరీ ఇవ్వనున్నారు. ఇక 6 నుంచి 10 తరగతులకు నోట్‌బుక్స్ ఇస్తారు. ఈ విద్యాసంవత్సరం కూడా గతంలో ఇచ్చినట్టుగానే ద్విభాషా పుస్తకాలనే ముద్రించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి 10వ తరగతి కూడా ఇంగ్లిష్ మీడియంలోకి మారడంతో అందుకు తగ్గట్టుగా పుస్తకాల ముద్రణ చేస్తున్నారు. అలాగే, 3 నుంచి 10 తరగతులకు వరకు పాఠ్యపుస్తక ముఖచిత్రాలు మార్చారు. పదోతరగతి సోషల్ స్టడీస్ పుస్తకాలను సీబీఎస్ఈ బోధనా విధానంలో.. జాగ్రఫీ, ఎకనామిక్స్, చరిత్ర, డెమోక్రటిక్ పాలిటిక్స్ సబ్జెక్టులుగా ఎన్.సి.ఇ.ఆర్.టి సిలబస్‌ను ముద్రించింది. ఫిజికల్ సైన్స్ పుస్తకాలను ఆర్ట్ పేపర్‌పై ముద్రించారు. ఈ తరహా ముద్రణ చేపట్టడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ విద్యా సంవత్సరం నుంచి 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం 'ఫ్యూచర్ స్కిల్స్' కోర్సు%ఎ% ఫ్యూచర్ స్కిల్ కోర్సును అందుబాటులోకి తెచ్చింది.

# మదనపల్లి టొమోటో మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు రాజీనామా.

### మార్కెట్ యార్డ్ కార్యదర్శి కి రాజీనామా లేఖ ను అందజేసిన తట్టి శ్రీనివాసులు రెడ్డి.



మదనపల్లి జూన్ 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి టొమోటో మార్కెట్ యార్డ్ చైర్మన్ గా తట్టి శ్రీనివాసులు రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేష్ బాబు లు తమ పదవులకు రాజీనామా చేశారు. ఇందులో భాగంగా గురువారం మార్కెట్ యార్డ్ కార్యదర్శి అబిలాష్ కు రాజీనామా లేఖ ను తట్టి శ్రీనివాసులు రెడ్డి వెంకటేష్ అందజేశారు. ఈ సందర్బంగా తట్టి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అధికారం కోల్పోవడం తో స్వచ్ఛందంగా తమ పదవులు రాజీనామా చేశామని పేర్కొన్నారు. అదే విధంగా వైస్ చైర్మన్ వెంకటేష్ బాబు మరియు కమిటీ సభ్యులు రాజీనామా చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది జనవరి నెలలో అప్పటి శాసన సభ్యులు నవాజ్ బాషా, ఎంపీ మిథున్ రెడ్డి సహాయ సహకారాల తో తాము బాధ్యతలు చేపట్టి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. టొమోటో రైతుల సమస్యల పరిష్కారం కోసం మరియు సౌకర్యాల కల్పనకు కృషి చేశామన్నారు. తమకు అవకాశం కల్పించిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి, మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాషకు, ఎంపీ మిథున్ రెడ్డి కి, మార్కెట్ యార్డ్ లో సహకరించిన కమిషన్ ఏజెంట్లకు, మార్కెట్ యార్డ్ కార్యదర్శి మరియు సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు.

14.06_Thur-Tharanam 1-8.qxd 6/13/2024 8:43 PM Page 4



# టీడీపీ నేతలకు గవర్నర్ పదవి..?



కడప జూన్ 13(తరణంవిలేకరి) రాష్ట్ర నాయకులుబీజేపీ నుంచి టీడీపీ నేతలకు గవర్నర్ పదవి ఆఫర్ వచ్చినట్టు తెలుస్తోంది. సీనియర్ నాయకుల్లో ఒకరినిగవర్నలగాచేసేందుకు చంద్రబాబు ఆలోచిస్తున్నారట. ఈ జాబితాలో మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడి పేర్లు ప్రధానంగావినబడుతున్నాయి. కాగా, ఎన్డీయేలో చంద్రబాబుకీలకంగా మారిన నేపథ్యంలో కీలక పదవులుదక్కుతాయని తెలుస్తోంది.

# సమస్యలు పరిష్కరించాలని హెచ్పిసిఎల్ డ్రైవర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ధర్నా

## దాదాపు 250 వాహనాలు నిలుపుదల





సిద్ధవటం జూన్ 13 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని హెచ్పిసిఎల్ డ్రైవర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు గురువారం ధర్నా నిర్వహించారు. భాకరాపేట శివారులోని హెచ్పిసిఎల్ నందు వారు తమ విధులను బహిష్కరించి సుమారు 250 ఆయిల్ ట్యాంకర్లను రవాణా చేయకుండా నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్పీసీఎల్ డిపో మేనేజర్ సతీష్ కుమార్ తమ పట్ల నిర్లక్ష్య ధోరణి చూపుతున్నారని ఆరోపించారు. ఆయిల్ డ్రైవర్స్ అండ్ హెల్పర్ యూనియన్ ప్రెసిడెంట్ షరీఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో వాహనాలు నిలుపుదల చేసి ఆందోళన చేశారు ఈ షరీఫ్ హుస్సేన్ మాట్లాడుతూ మా పట్ల చిన్నచూపు చూస్తున్నారని కొన్ని సంవత్సరాలుగా సమస్యలు పరిష్కారం కాలేదని సాయంత్రం 4:30 నిమిషములకు ఎటువంటి ఆయిల్ రవాణా జరగకుండా డిపో క్లోక్ చేయమంటే చేయడం లేదని డ్రైవర్లను చాలా విధంగా ఆనగ తొక్కుతూ చిన్నచూపు చూస్తున్నారని డిఎం మా సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి చూపి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని భారీగా ఆందోళన దిగారు ఈ విషయం తెలుసుకున్న డిఎం సతీష్ కుమార్ ఆందోళనబట్టిన వారితో మాట్లాడి సమస్యల పరిష్కారం కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో యధాతథంగా వాహనాలు వెళ్లాయి

# మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు



(అనకాపల్లి. జూన్13,తరణం ప్రతినిధి)రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే నా తొలి సంతకం మెగా డిస్సీ పైన అని తెలియజేసిన చంద్రబాబు గారు మాట నిలబెట్టుకున్నారు అని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఒక ప్రకటన లో తెలియజేసింది. రాష్ట్రంలో ఉపాధ్యాయుల నియామకం వలన నిరుద్యోగ యువతకి ఉపశమనం కలగనున్నది అని తెలియజేసారు,బాబు వస్తే జాబు అనే మాటకి సరైన అర్థం తీసుకువచ్చారు అని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ (పి టీ ఎల్ ఎఫ్ ) స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు విశాఖ ఉమ్మడి జిల్లా ప్రెసిడెంట్ పి.సురేష్,వైస్ ప్రెసిడెంట్ డి భాగ్య లక్ష్మి, బాలాజీ, సెక్రటరీ గోపి కృష్ణ, శ్రీదేవి లు చంద్రబాబు గారికి ధన్యవాదములు తెలియ చేశారు.

# మాట నిలబెట్టుకున్న టిడిపి నేత పబ్బతి నరసింహులు ..

## టిడిపి పై అభిమానం.
## పార్టీకి మెజార్టీ రావాలని కోరిక.
## అభినందించిన పుత్తా నరసింహారెడ్డి.



కమలాపురం, జూన్ 13(తరణం విలేఖరి)కమలాపురంనగర పంచాయతీలోని బాలాజీ మొబైల్ అధినేత పబ్బతి నరసింహులు చెప్పిన మాట నిలబెట్టుకున్నాడు అని అతనిని అందరం అభినందిద్దామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి తెలిపారు. గురువారం టిడిపి కార్యాలయంలో పుత్త నరసింహారెడ్డి కి బాలాజీ సెల్ పాయింట్ ఓనర్ పబ్బర్తి నరసింహ లక్ష రూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా పుత్త నరసింహారెడ్డి మాట్లాడుతూ కమలాపురం నగర పంచాయతీ పరిధిలో 18 బూతులు ఏ ఒక్క బూతులు ఎవరికి ఎక్కువ టిడిపి కి మెజారిటీ వచ్చిన ఆ బూతువారికి లక్ష రూపాయలు బహుమతిగా ఇస్తానని ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చిన పబ్బతి నరసింహులుదానికి అనుగుణంగా నగర పంచాయతీలోని 12వ బూతులో టిడిపికి 357 ఓట్లు ఎక్కువ మెజారిటీ వచ్చిందన్నారు ఈ సందర్భంగా 12వ బూతు ఇంచార్జ్ దాదిరామయ్యకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నర్సింహారెడ్డిలి చేతులమీదుగా పబ్బతి నరసింహులు బహుమతిని దాదిరామయ్యకు అందజేశారు. వీరితోపాటు ప్రతి టిడిపి కార్యకర్త కష్టపడి పనిచేయడం వల్లనే ఇంతటి అఖండ మెజారిటీతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పుత్త చైతన్య రెడ్డి గెలుపొందాడని తెలిపారు ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు మీరందరూ కష్టపడి పనిచేయడం వల్లనే ఈ అవకాశం వచ్చిందని మీ రుణం తీర్చుకోలేనిదని ప్రతి కార్యకర్తకు ఏ అవసరం వచ్చినా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు చెప్పిన మాట ప్రకారం కమలాపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు అయితే ఇచ్చిన మాట ప్రకారం పబ్బతి నరసింహం లక్ష రూపాయలు అందజేసినందుకు దాదిరామయ్య అభినందనలు తెలిపారు దీంతో రాబోవు కాలంలో కూడా టిడిపి కార్యకర్తలు నాతోపాటు మిగతా వారు కూడా పోటీపడి పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్బాషా. మల్లికార్జున. కామిశెట్టి రమణ. రెడ్డి కరీం .నబి. రాఘవరెడ్డి. కంకర సుబ్బారెడ్డి. వాసుదేవరెడ్డి. జంపాల నరసింహారెడ్డి. ఎల్లారెడ్డి. విబరాపురం సుబ్బరాయుడు గోపాల్ యాదవ్ పాల్గొన్నారు

# బ్రహ్మంగారి హుండీ ఆదాయం 46 లక్షల 3 వేల 357



బ్రహ్మంగారి మఠం, జూన్ 13(తరణం విలేఖరి) :జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శన నిమిత్తం వచ్చే భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను లెక్కింపు చేపట్టగా 4 లక్షల 63 వేల 357 రూపాయలు ఆదాయం వచ్చినట్లు మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పేర్కొన్నారు. గురువారం మఠం ప్రాంగణంలో స్థానికులు, భక్తులతో మూడు నెలలకు సంబంధించిన 6 హుండీలను లెక్కింపు నిర్వహించారు. అలాగే హుండీల ద్వారా 36 గ్రాములు బంగారం, 640 గ్రాముల వెండి లభించినట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి పూర్వపు మఠాధిపతి పెద్ద కుమారుడు వెంకటాద్రి స్వామి, మారుతి మహా లక్ష్మమ్మ పెద్ద కుమారుడు గోవింద స్వామి, మఠం సిబ్బంది పాల్గొన్నారు.

# భవిష్యత్తులో టీబి రాకుండా బి.సి.జి.టీకాతో నివారణ



రాజంపేట.జూన్. 13(తరణం ప్రతినిధి) భవిష్యత్తులో టీ.బి రాకుండా బి.సి.జి.టీకాతో అరికట్టవచ్చని ఆశా వర్కర్ వై.ఎం.వి. విజయ కుమారి అన్నారు. గురువారం రాజంపేట పట్టణంలోని సాయి నగర్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో బీసీజీ టీకాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ కుమారి మాట్లాడుతూక్షయ(టి.బి)వ్యాధి లేని భారతదేశం యొక్క లక్ష్య సాధన కొరకే వయోజన బి.సి.జి.టీకాలు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టినదన్నారు. భవిష్యత్తులో టీ.బి రాకుండా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వయోజన బిసిజి టీకా టీ బి మరణాల తీవ్రతను నివారించడంలో బీసీజీ టీకా చాలా సురక్షితమైనదని, క్షయకు వ్యతిరేకంగా రోగనిరోధక శక్తిని మరింత పెంచడానికి,పెద్దలలో టీ.బీ నుండి రక్షణ ఇవ్వడానికివ్యాక్సినేషన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా వేసుకోవచ్చునని,60 సంవత్సరాలు పై బడ్డ వారు ,పొగపీల్చువారు,మధుమేహ వ్యాధిగ్రస్తులు,టి బి జబ్బుతో కోలుకున్న వారు,వారి కుటుంబ సభ్యులకు, టీకా కు అర్హులని,మీ రోజువారీ పనికి ఆటంకం,అసౌకర్యం గాని వుండదని,ప్రభుత్వం అన్ని సాధారణ వైద్య సేవల్లో, ఆరోగ్య సంరక్షణకు చాలా మంచి కార్యక్రమమనిఅన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ పేషెంట్లు అవయవాలు మార్చిన వారు, గర్భిణీలు బాలింతలు ఈ వ్యాక్సిన్ వేయించు కోకూడదన్నారు. ఈకార్యక్రమంలో ఆశ వర్కర్లు పి. శృతి, జి. వెంకటసుబ్బమ్మ లు పాల్గొన్నారు.

# కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచిత శిక్షణ తరగతులు....

అన్నమయ్య జూన్ 13( తరణం బ్యూరో)కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ, గర్ల్స్ ఐటిఐ కళాశాల ప్రక్కన, తిరుపతి రోడ్డు, కడప వారి ఆధ్వర్యంలో టైలరింగ్, బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, ఏమ్బ్రాయిడరి మరియు ఫాబ్రిక్ పెయింటింగ్ లపై గ్రామీణ మహిళలకు (అన్నమయ్య మరియు కడప జిల్లాల) జూలై 01 నుంచి 30 రోజుల పాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయస్సు కల గ్రామీణ నిరుద్యోగ మహిళలు పై శిక్షణా కార్యక్రమాలకు అర్హులు. గ్రామీణ ప్రాంతాల మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడును. దూరప్రాంతాల నుంచి వచ్చు వారికి ఉచిత వసతి మరియు భోజన సౌకర్యాలను కల్పించబడును. గ్రామీణ ప్రాంతాలలోని అర్హులైన నిరుద్యోగ మహిళలు ఈ ఉచిత శిక్షణ తరగతుల కొరకు తమ యొక్క ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డులతో కడప లో ఉన్న కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థకు వెళ్లి రిజిస్టర్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 9440905478, 9985606866, 9440933028 నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

14.06_Thur-Tharanam 1-8.qxd 6/13/2024 8:43 PM Page 5



# కొత్త చట్టాల అమలు పట్ల పూర్తిస్థాయి అవగాహన పోలీస్ అధికారులు కలిగి ఉండాలి

### ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల

నిర్మల్ జూన్ 13(తరణం బ్యూరో )జులై 1 నుండి అమలు కానున్న నూతన చట్టాలుప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలి

నూతన చట్టాల అవగాహన గురించి అధికారులకు, సిబ్బందికి విడతల వారీగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది అని నిర్మల్ జిల్లా ఎస్పీ డా . జి జానకి షర్మిలఅన్నారు జిల్లా ఎస్పీ చొరవతో రిటైర్డ్ పీపీ శ్రీ రాములు కొత్త చట్టాల శిక్షణ ఆన్లైన్ తరగతులు గురువారం ప్రారంభించారు. జిల్లా లోగల 59 పోలీసు అధికారులు హాజరైనరని ఎస్ పి జానకి అన్నారు అందరూ అధికారులకు సిబ్బందికి రాములు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత గురుంచి క్షునంగా వివరించారు. మారిన సెక్షన్స్ చాప్టర్లను ప్రతి ఒక్కరికి క్లుప్తంగా వివరిస్తూ.. గత సెక్షన్లతో పోల్చినప్పుడే తొందరగా అవగతం అవుతాయని అన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన పోలీస్ లకు అవసరంఅన్నారు అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జిషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి,అనే తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పుల గురించి వివరించారు. సిబ్బంది అడిగిన సందేహాలకు వివరణతో కూడిన సమాదానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కొత్త చట్టాల పై ప్రతి ఒక్క అధికారి, సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఇందులో భాగంగా జిల్లా పోలీసులందరికీ విడతలవారీగా శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. జూలై 1 నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ




భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,వివరించారు అందుకు అనుగుణంగా జూలై 1 నుండి కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందని ఆదేశించారు కొత్త చట్టాలైన (1) భారతీయ న్యాయ సంహిత, (2) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (3) భారతీయ సాక్ష్యా అధినియం-2023. వీటిపై పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలం అనిఅన్నారు , కొత్త చట్టాలపై అవగాహణ రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాద్యం అవుతుందని ఎస్పీ వివరించారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కొరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని ఎస్పీ జానకి షేర్మిల సూచించారు.

# కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి ప్రమాణ స్వీకారం, పాల్గొన్న..గోదావరి అంజిరెడ్డి



పఠాన్ చేరు, జూన్ 13 (తరణం ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి పదవి చేపట్టిన సందర్భంగా ఢిల్లీలో కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంటు ప్రబారి లక్ష్మి నారాయణ, బిజెపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి అంజిరెడ్డి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పాల్గొని వారికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ పోలీస్ ఆఫీసర్ లకు మూడు నెలలు అయిన రాని జీతాలు

### పట్టించుకోని పోలీస్ అధికారులు

శేరిలింగంపల్లి, జూన్ 13 (తరణం ప్రతినిధి):తెలంగాణ ప్రభుత్వంలో సుమారు మూడు వేలమంది స్పెషల్ పోలీస్ ఆఫీసర్ లు మాజీ ఆర్మీ జవాన్ లను డ్రైవర్లుగా మినిమమ్ వెజిస్ తో డ్యూటీలు చేస్తున్నారు. వీరికి నెలనెలా జీతాలు రావడం లేదు, ఎవరికి చెప్పలేని నిస్సాయత ఉంది, ఇప్పటికి మూడు నెలల నుండి జీతాలు రావడంలేదు, స్పెషల్ పోలీస్ ఆఫీసర్లు సైబరాబాద్ లో దాదాపు 250 మంది మాజీ ఆర్మీ జవాన్లు డ్రైవర్లగా పోలీస్ విదులు నిర్వహిస్తున్నారు. ఎస్ పిఒ లకు ఎలాంటి బెనిఫిట్స్ ఉండవు కేవలము 25800/- మాత్రమే వస్తున్నాయి అయిన నెలనెలా రావడం లేదు, ముడు నెలలకు ఒకసారి వస్తే ఎస్ పిఒ లు ఎలా డ్యూటీ చేస్తారు. ఆరోగ్యం బాగలేక డ్యూటీకి రాకపోతే ఆరోజు పేమెంట్ కటింగ్ చేస్తున్నారు. మా పరిస్థితులు ఎవరు పట్టుంచుకోరు, కంప్లైంట్ ఇవ్వలేరు, ఒకరకంగా వెట్టిచాకిరి, పిలల చదువులు, బ్యాంక్ లోన్ ఈఎంఐ లు ఎలా చెల్లించాలి టెన్షన్ తో ఎలా డ్యూటీ చేస్తారు. మాజీ సైనికులు గా మంచి గౌరవం ఉంది డిపార్ట్మెంట్ లో జీతాలు రాక చాలా ఇబ్బందులు పడుచున్నారు. కనీసం ఓం గార్డ్ లకు ఇచ్చినంత ఇవ్వాలని,




ప్రతినెల జీతాలు వచ్చే విధముగా స్పెషల్ పోలీస్ ఆఫీసర్లు పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి సంజయ్ ని కలిసిన బిజెపి రాష్ట్ర నాయకులు రితీష్ రాథోడ్



ఖానాపూర్ జూన్ 13(తరణం బ్యూరో ) ఇటీవల ఏర్పడిన మోడీ ప్రధాని కేంద్ర ప్రభుత్వంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా ప్రమాణం చేసిన బండి సంజయ్ ని ఖానాపూర్ ప్రాంతవాసులు రాష్ట్ర బిజెపి నాయకులు రితిష్ రాథోడ్ మర్యాదపూర్వకంగా కలిశారు కరీంనగర్ ఎంపీ,బండి సంజయ్ కుమార్ ని మంగళవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో కలిశారు బీజేపీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న తీరు,ప్రజా సంగ్రామ యాత్రలో ప్రజలను చైతన్య పరిచిన అనుభవాన్ని నెమరు వేసుకున్నారు.ఎంపీగా విజయం సాధించి, కార్పొరేటర్ నుండి కేంద్ర మంత్రి గా ఎదిగిన సంజయన్ననే తనకు ఆదర్శమని రితీష్ రాథోడ్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

### జిన్నారం ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్

పఠాన్ చేరు, జూన్ 13 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని జిన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఎంపీటీసీ లావణ్య నరేష్ స్థానిక నాయకులతో కలిసి పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిన్నారం స్థానిక ఎంపిటిసి లావణ్య నరేష్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఏమాత్రం వెనక్కి పోకుండా మౌలిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలు ఈ సంవత్సరం అందుబాటులోకి వచ్చాయని జిన్నారం ఎంపీటీసీ తెలిపారు. ప్రతి ఒక్కరు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని నాణ్యతమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. నేటి తరంలో డిజిటల్ టెక్నాలజీ రూపంలో ప్రభుత్వ పాఠశాలలో రావడం చాలా సంతోషకరమని ఇలాంటి టెక్నాలజీ పరికరాలను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో తప్ప ప్రైవేట్ పాఠశాలలో నాణ్యతమైన విద్య అందించడం సాధ్యం కాదని లక్షల ఫీజులతో ప్రైవేట్ పాఠశాలలతో సతమతమవు తున్న ఈ రోజుల్లో నూతన హంగులతో అధనాతన టెక్నాలజీతో సైన్స్ ల్యాబ్ మెటీరియల్ తో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మన ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందించడం సంతోషకరమని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి పిల్లల భవిష్యత్తుకు తోడ్పడాలని తల్లిదండ్రులను వేడుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే దేశంలో ఉన్న ఐఏఎస్ ఐపీఎస్ లు, అలా అనేకమంది మేధావులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని విద్యావంతులు అధికారులు రాజకీయ నాయకులుగా ఎదిగారని గుర్తు చేశారు.



ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలకు అభివృద్ధితో పాటు అనేక టెక్నాలజీతో అందుబాటులోకి తీసు కొస్తున్నారని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్ తో పాటు జిన్నారం మండల యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శంకరయ్య, కోటేష్ గౌడ్, పల్నాటి భాస్కర్, ప్రదీప్ గౌడ్, ఎర్రవల్లి ప్రవీణ్, గోకర్ వెంకటేష్, బాల్ రెడ్డి, మేదరి కృష్ణ, తొర్రి యాదగిరి, విష్ణు మూర్తి, పుట్టి సురేష్, పుట్టి మహేష్, అశోక్ యాదవ్, నాగారం యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సహాయ మంత్రిగా బండి సంజయ్ కుమార్ ప్రమాణ స్వీకారంలోపాల్గొన్న..గోదావరి అంజిరెడ్డి



పఠాన్ చేరు, జూన్ 13 (తరణం ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ తెలంగాణ కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర సహాయ మంత్రి పదవి చేపట్టిన సందర్భంగా ఢిల్లీలో కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంటు ప్రబారి లక్ష్మి నరసయ్య, బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శగోదావరి అంజిరెడ్డి ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పాల్గొని వారికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా 2లక్షల చెక్కు పంపిణీ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కొత్త శ్రీనివాస్

ఖానాపూర్ జూన్ 13(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా ఖానాపూర్ బ్రాంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతా దారుడు ఇటువల రోడ్డు ప్రమాదంలో మరణించగా ప్రమాద బీమా చెక్కు 2లక్షల రూపాయలు చెల్లించినట్లు బ్యాంకు మేనేజర్ కొత్త శ్రీనివాస్ తెలిపారు ఈ మేరకు ఖాతాదారుల సమావేశం ఏర్పాటు చేసి గ్రామీణ బ్యాంకులో ఖాతా తెరిచి ప్రమాద బీమా తో పాటు సాటి బ్యాంకులతో సమానంగా వ్యాపార,వ్యవసాయ హౌసింగ్ లోన్లతో పాటు అధిక వడ్డీతో డిపాజిట్ల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో ఖాతాదారులతోపాటు ప్రమాదంలో మృతి చెందిన ముల్తాన్ అశోక్ తల్లి ముల్తాని రాజవ్వ క్యాషియర్ వాసవి బ్యాంకు సిబ్బంది సోమేశ్వర్ రవీందర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు



14.06_Thur-Tharanam 1-8.qxd 6/13/2024 8:43 PM Page 6



# కామ్రేడ్ శర్మిష్ట మూడో వర్ధంతి విప్లవ నివాళులు



హైదరాబాద్ జూన్ 13 ( తరణం ప్రతినిధి)నిరంతరం పీడిత ప్రజల ఉద్యమ నిర్మాణంలో ఉండేకామ్రేడ్ శర్మిష్ట 45 ఏళ్ల చిన్న వయస్సులో 13 జూన్ 2021న మనల్ని విడిచిపెట్టి వెళ్లిపోయింది. సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ లో అతి పిన్న వయస్కు రాలైన పొలిట్ బ్యూరో సభ్యురాలు. 2021లో, కోవిడ్ మహమ్మారి యావత్ ప్రపంచాన్ని నాశనం చేసినప్పుడు, 2021లో ఇద్దరు యువ పొలిట్ బ్యూరో సభ్యుల ప్రాణాలను కరోనా మహమ్మారి ద్వారా సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ కి అతిపెద్ద నష్టం సంభవించింది, మొదటిది మే 28న అప్పటి ఒరిస్సా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ శివరామ్ చనిపోవడం, ఆ తరువాత కామ్రేడ్ సర్మిష్ట చనిపోవడం. ప్రముఖ విప్లవ ఉద్యమకారిణిగా, కామ్రేడ్ శర్మిష్ట సింగూర్, నందిగ్రామ్, లాల్ఘర్, ఉద్యమాల్లోనూ మరియు పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలలో పాల్గొనడం , ఆ పోరాటాన్నికొనసాగించడం లోను, చారిత్రాత్మక బంగర్ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారు. బంగర్ పోరాటానికి నాయకత్వం వహించినందుకు, శర్మిష్ట క్రూరమైన ఉపఏ యు ఏ పి ఏ చట్టం నిబంధనల ప్రకారం సుదీర్ఘకాలం జైలు శిక్షను అనుభవించవలసి వచ్చింది. అదే సమయంలో, అసాధారణమైన తెలివితేటలు మరియు మార్క్సిస్ట్ సిద్ధాంతంపై పట్టుతో, కామ్రేడ్ శర్మిష్ట పార్టీ విధానాలను రూపొందించడంలో మరియు కీలకమైన రాజకీయ సమస్యలను పరిష్కరించడంలో పార్టీ పొలిట్ బ్యూరో లో నిర్ణయాత్మక పాత్ర పోషించారు.

ఆల్ ఇండియా రివల్యూషనరీ ఉమెన్స్ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీగా, కామ్రేడ్ శర్మిష్ట సిద్ధాంతం మరియు అభ్యాసం రెండింటిలోనూ పితృస్వామ్యానికి వ్యతిరేకంగా దాని అన్ని వ్యక్తీకరణలలో స్థిరమైన పోరాట యోధురాలు. అదే సమయంలో, కామ్రేడ్ శర్మిష్ట దాని సైద్ధాంతిక పునాదులతో సహా బూర్జువా స్త్రీవాదం యొక్క అన్ని పోకడలను స్థిరంగా బహిర్గతం చేసింది మరియు నిశ్చయంగా వ్యతిరేకించింది. మరియు ఒక కమ్యూనిస్ట్ విప్లవకారుడు గా, కామ్రేడ్ శర్మిష్ట ఎల్లప్పుడూ పితృస్వామ్యం నుండి స్త్రీల విముక్తి మరియు అన్ని రకాల అణచివేతల నుండి శ్రామిక వర్గ విముక్తి మరియు సామ్రాజ్యవాద ప్రపంచ వ్యవస్థ నుండి పీడిత మానవాళిని విముక్తి చేయడం నుండి పరస్పరం విడదీయరానీవని నొక్కిచెప్పారు. భారతదేశంలో, 18వ లోక్‌సభ ఎన్నికలలో ప్రజలు కొంత నిరసన తిరుగుబాటు చేసినప్పటికీ, క్షీణించిన మరియు ప్రతిఘటన ఫాసిస్ట్ శక్తులు ఇప్పటికీ మనుస్మృతి ఆధారంగా పాలన మరియు సామాజిక వ్యవస్థను అధిరోహించడానికి తమ పనిని కొనసాగిస్తూనే ఉన్నాయి. ఆర్ఎస్ఎస్ మనువాద సిద్ధాంతం ప్రకారం స్త్రీల స్థితి మానవత్వం లేనిది, దానికి వ్యతిరేకంగా పోరాడిన షర్మిష్ఠకు నివాళి. కామ్రేడ్ శర్మిష్ట యొక్క శాశ్వత స్మృతి ఏమిటంటే, అన్ని రకాల అసమాన తల,అస్పష్టత, మరియు ప్రతిఘటన శక్తుల నుండి మహిళల విముక్తితో సహా విప్లవాత్మక పనులను అవిశ్రాంతంగా ముందుకు తీసుకెళ్లడం, ఈ స్థానం పరిపూర్తి చేయటం ద్వారా ఆమెకు నివాళులర్పించటం సరైనది. శర్మిష్ట స్మారకదినోత్సవాన్ని జరుపుకుంటున్నప్పుడు, కేరళలో సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ సెంట్రల్ కమిటీ సెషన్‌లో ఉంది. కాబట్టి, కమిటీ సమావేశాల మధ్య కామ్రేడ్ శర్మిష్ట స్మారకార్థం పార్టీ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది, ఇందులో కేంద్ర కమిటీ సభ్యులతో పాటు పార్టీ సహచరులు మరియు స్నేహితులు కూడా హాజరవుతున్నారు. కామ్రేడ్ శర్మిష్ట విప్లవోద్యమంలో చిరస్థాయిగా వర్ధిల్లుతుంది. విప్లవోద్యమంలో అసువులు బాసిన కామ్రేడ్ షర్మిష్టకు విప్లవ నివాళులు. శర్మిష్టా త్యాగనిరతి పీడిత ప్రజా ఉద్యమాలకు చిరస్థాయిగా స్ఫూర్తినిస్తుంది!

# కొడంగల్‌లో విద్యాసంస్థల నిర్మాణానికి రూ.75 కోట్లు మంజూరు



హైదరాబాద్: జూన్ 13. (తరణం బ్యూరో)తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో బీసీ గురుకుల విద్యా సంస్థల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.73.45 కోట్లు మంజూరు చేసింది.కొడంగల్ ప్రాంత అభివృద్ధి సంస్థ పరిధిలో బీసీ గురుకుల జూనియర్ కాలేజీ నిర్మాణానికి రూ.25 కోట్లు, బీసీ గురుకుల పాఠశాల కోసం రూ.23.45 కోట్లు, బొమ్మరసిపేట మండలం బురాన్‌పేటలో బీసీ బాలికల గురుకుల పాఠశాల, కాలేజీ నిర్మాణానికి మరో రూ.25 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎంపీ ఎన్నికల విజయోత్సవ సభలో పాల్గొన్న..మెదక్ ఎంపి రఘునందన్ రావు



పఠాన్ చేరు, జూన్ 13 (తరణం ప్రతినిధి):మెదక్ ఎన్నికలో విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవా సభలో పాల్గొన్న సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ..మాజీ సీఎం చంద్రశేఖర రావు మీద ఈడీ ఇప్పుడే కేసు నమోదు చేసిందిని, మునుముందు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డి పై ఈడీ ఎఫెక్ట్ త్వరలో ఉంటుందన్నారు మెదక్ ఎంపీ రఘునందన్ రావు, సిద్దిపేటలో జరిగిన మీటింగ్ కి ఇంకొకడు వస్తాడని హరీష్ రావు కలగన్నాడా రఘునందన్ గెలిస్తే మా పేరు ఢిల్లీ దాక వినబడుతుంది అని బూతు అధ్యక్షులు, శక్తికేంద్రాల అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు, నాయకులు, నా గెలుపు కోసం కష్టపడ్డారు వారికి మెదక్ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో డబ్బుతో గెలవలే మని నిరూపించం, ఎంపి ఎన్నికల్లో ఐదు వందల కోట్లు ఖర్చుపెట్టిన వెంకటరామిరెడ్డిగెలవలేదన్నారు. మెదక్ పార్లమెంటు గెలిచి మోదికి గిఫ్ట్ ఇచ్చం, ప్రతి సమస్యను భారతపార్లమెంట్ లో వినిపిస్త రఘునందన్ రావుమాటల మనిషి కాదు చేతల మనిషి అని నిరూపిస్తా అని అన్నారు. మెదక్ మున్సిపాలిటీలో స్థానిక సంస్థలలో బిజెపి జెండా ఎగరాలి అని దిమ వ్యక్తం చేశారు. అజంతా, రాయలసీమ ఎక్స్ప్రెస్ ను అక్కన్నపేటలో, చెగుంటలో ఆపే విధంగా సౌత్ రైల్వే జిఎంకు విన్నవిస్త అని అన్నారు. మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి కావడంలో నేను ఒక్కడిని కావడం సంతోషంగా ఉందన్నారు. వెంకట్రామిరెడ్డి లక్షకోట్లకు అధిపతి, లక్షకోట్లున్న వెంకటరామిరెడ్డి కి ఎంత విలువ ఉంటదో పూటకు బువ్వ లేనటువంటి బిజెపికార్యకర్తకు కూడా మా పార్టీలో అంతే విలువ అని అన్నారు.

# నూనె పురుగు నివారణకు తగిన చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



నిర్మల్ జూన్ 13(తరణం బ్యూరో ) నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నియంత్రణ కార్యక్రమ నిర్వహణకు తీసుకోవలసిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 20న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నియంత్రణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఆదేశించారు. 1-19 వయస్సు గల పిల్లలు జిల్లాలో 1,92,000 మంది ఉన్నారని, ప్రతి ఒక్కరికి నులిపురుగుల నివారణ మాత్రలను అందించాలని సూచించారు. నులిపురుగుల వలన పిల్లలలో కలిగే నష్టాలు, మాత్రలను వేసుకోవడం వలన కలిగే లాభాలను పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, కళాశాలలు, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. విద్య, వైద్య, పంచాయతీ, శిశు సంక్షేమం, డిఆర్డిఓ శాఖల సమన్వయంతో నులి పురుగుల నియంత్రణకు వందశాతం పిల్లలకు మాత్రలను అందించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి ధన్ రాజ్, జడ్పి సీఈఓ గోవింద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిడబ్ల్యూఓ నాగమణి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాకు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘవాన్, ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల



నిర్మల్ జూన్ 13(తరణం బ్యూరో )జిల్లాలో పశువుల అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో పశువుల అక్రమ రవాణా, మాదకద్రవ్యాల నిర్మూలన వంటి అంశాలపై జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పశువుల అక్రమ రవాణా చట్ట విరుద్ధమని, అక్రమంగా పశువులను రవాణా చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతర్రాష్ట్ర, జిల్లా చెక్ పోస్టుల వద్ద పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, నిరంతరం తనిఖీలు నిర్వహించాలని సూచించారు. 14 సంవత్సరాలు నిండని పశువులను ఎట్టిపరిస్థితుల్లో రవాణా చేయకూడదని, సంబంధిత డాక్యుమెంట్లను క్షున్నంగా పరిశీలించాలని అన్నారు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, అనుమతి పత్రాలు లేకుండా పశువులను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు. జిల్లాలో పశువుల అక్రమ రవాణా అరికట్టేందుకు అంతర్రాష్ట్ర సరిహద్దులతో సహా మొత్తం 27 చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని తెలిపారు. చెక్ పోస్టుల వద్ద నిరంతరం పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేశామన్నారు. రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల రవాణా పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు, పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం జిల్లాల్లో మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా ఏరియా ఆసుపత్రిలో డ్రగ్స్ డీ అడిక్షన్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీసు, ఎక్సైజ్ అధికారులు మాదక ద్రవ్యాల రవాణా పై నిఘా పెంచాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్యం నుంచే పిల్లలకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్ధాల పై అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే పాఠశాలలు, కళాశాలలలొ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఎస్పీ గంగారెడ్డి, డీఈవో రవీందర్ రెడ్డి, పంచాయతీ రాజ్ అధికారి శ్రీనివాస్, డీఎంహెచ్ వో ధన్ రాజ్, జెడ్పీ సీఈవో గోవింద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు వివిధ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ఆశిష్ సంఘవాన్ ఆదేశాలు



జూన్ 13(తరణం బ్యూరో )ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో రెవెన్యూ, పంచాయతీ, నీటిపారుదల, మున్సిపల్ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖం భూములను ఆక్రమిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అక్రమ లే అవుట్ లపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులకు సూచించారు. నూతన లే అవుట్ అనుమతులకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇప్పటికే పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖం భూముల ఆక్రమణలను గుర్తించడం జరిగిందని బాధ్యులకు నోటీసులు జారీ చేయడం తో పాటు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలనీ ఆదేశించారు. వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు, తహసీల్దార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

14.06_Thur-Tharanam 1-8.qxd 6/13/2024 8:43 PM Page 7



# శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్ ప్రారంభోత్సవం

### ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదిగేలా విద్యను అందించాలి

### ముఖ్య అతిథులుగా సుగవాసి పాలకొండరాయుడు ,సుగవాసి బాలసుబ్రమణ్యం ,సుగవాసి ప్రసాద్ బాబు



అన్నమయ్య జూన్ 13 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో మాసాపేట హైస్కూల్ సమీపంలో నూతనంగా శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ ఎం ఎల్ ఏ మాజీ ఎంపీ సుగవాసి పాలకొండరాయుడు , రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం ,రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రారంభోత్సవం చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతోమెలిగేలా షీట్ తీర్చిదిద్దే బాధ్యతఉపాధ్యాయులదే అన్నారు.అదే విధంగా ప్రతి విద్యార్థిని ఉన్నతాధికారుల స్థాయి కి



ఎదిగేలా విద్య ను అందించి పేరుప్రఖ్యాతులు సంపాదించాలన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విశాఖలో ముస్తాబైన గంట స్థంభం



(విశాఖపట్నం.జూన్13,తరణం ప్రతినిధి)పట్టణంలో ప్రఖ్యాతి గాంచిన జగదాంబ జంక్షన్ నందు జీవీఎంసీ పర్యవేక్షణ లో నిర్మిస్తున్న గంట స్థంభం నిర్మాణం శరవేగంగా చేబెదుతున్నారు,మరికొద్ది రోజులలో ప్రారంభం నకు సిద్ధంగా ఉన్నది,ఈ నిర్మాణం పై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# బ్రహ్మంగారికి శాశ్విత ఉభయ దాతల ద్వారా ప్రతి నెల కల్యాణోత్సవం



బ్రహ్మంగారి మఠం, జూన్ 13(తరణం విలేఖరి) :ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం నందు ఉభయదాతల ద్వారా ప్రతి నెల బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పేర్కొన్నారు. మఠం ప్రాంగణం నందు ప్రతి నెల శుద్ద ద్వాదశి రోజున గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం కొత్తగా నిర్మించిన కళ్యాణ మండపం గోవిందమాంద సదనం వెనుకనున్న (షెడ్) లో నిర్వహించదలసినట్లు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామికి శాశ్వత ఉభయదాతలతో కళ్యాణ మహోత్సవం ప్రతి నెలా నిర్వహిస్తామని, ఈ కళ్యాణంలో భాగస్వాములు కాదలచిన భక్తులు, శాశ్వత ఉభయదాతలుగా ఒక లక్ష రూపాయలు శాశ్వత డిపాజిట్ చెల్లిస్తే సంవత్సరంలో మీరు కోరుకున్న మాసంలో కళ్యాణం నిర్వహిస్తామన్నారు. శాశ్వత ఉభయదాతల కాల పరిమితి 21 సంవత్సరాలు ఉంటుందని, లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించిన వారు రశీదు స్వామి కళ్యాణంలో భాగస్వాములు కావాలని కోరారు. మరియు ప్రతి నెలలో జరిగే శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణంలో పాల్గొన దలచిన దంపతులు రూ. 2,116 లు చెల్లించి రశీదు పొంది తమ పేరు నమోదు చేసుకుని కళ్యాణంలో పాల్గొనవచ్చని, శాశ్వత, తాత్కాలిక ఉభయ దాతలకు బ్రహ్మంగారి ఆలయం తరపున కళ్యాణం అక్షింతలు, శ్వేతవస్త్ర సన్మానం చేస్తామని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు.

# గందరగోళంలో బదిలీ ఉపాధ్యాయులు:

### కొణతాలవెంకటరావు

(అనకాపల్లి.జూన్13,తరణం ప్రతినిధి)పాఠశాలల పున: ప్రారంభం అయినప్పటికీ కొత్త పాఠశాలలకు వెళ్తామనుకున్న ఉపాధ్యాయులకు ఆ ఆశ లేకపోగా,బదిలీ కోసం చేసిన ఖర్చు తిరిగి వచ్చేలా లేదని, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని,వారి దగ్గర నుంచి 50 కోట్ల రూపాయలు దండుకొని,నిబంధనలను పక్కనబెట్టి వైసీపీ ప్రభుత్వం లో మాజీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విద్యాశాఖ అధికారులు కలిపి ఇచ్చిన బదిలీ ఉత్తర్వులను ప్రభుత్వం నిలిపివేయడంతో ఉపాధ్యాయులకు ఈ సమస్య గుదిబండగా మారిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు తెలిపారు.బదిలీ ఉత్తర్వులు జారీ చేసిన, ఎన్నికల కోడ్ ముగిశాక రిలీవ్ చేయాలని పాఠశాల విద్యశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ జారీ చేసిన ఉత్తర్వులతో బదిలీ అయిన ఉపాధ్యాయులు సంబరపడ్డారని,ప్రభుత్వం మారడంతో అక్రమ బదిలీలను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఉపాధ్యాయులలో ఆందోళన వ్యక్తం అయిందని,ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎన్నికల కోడ్ కు ముందు 25 మంది ఉపాధ్యాయులను బదిలీ చేశారని, కావలసిన చోటకు 5 లక్షల తీసుకొని విద్యాశాఖ మంత్రి మొదలుకొని వివిధ స్థాయి గల విద్యాశాఖ అధికారుల వరకు అవినీతి పాత్ర ఉందని ఆరోపణలు ఉన్నాయని,అందువల్లనే సాధారణ బదిలీలతో సంబంధం లేకుండా తమకు కావలసిన వారిని నచ్చిన చోటకు బదిలీ చేసే దుస్సంప్రదాయం ఎంతో కాలంగా సాగుతుందని,అక్రమ బదిలీలపై వచ్చిన వారిపైన, అందుకు సహకరించిన తోడ్పడిన వారిపై ఎటువంటి చర్యలు లేకపోవడంతో విద్యాశాఖలో ఇదొక వరవడిగా మారిందని వెంకటరావు అన్నారు.నగరంలోకి బదిలీపై రావడానికి అర్హత లేకపోయినా విద్యాశాఖ ఉన్నతాధికారులను పట్టుకొని తమకు కావలసిన ఉపాధ్యాయులను నగర పరిధిలోని పాఠశాలలకు తీసుకొచ్చే పెద్దలు లేకపోలేదని, పలుకుబడి కలిగిన మంత్రులు ఎమ్మెల్యేలను పట్టుకొని గత ప్రభుత్వంలో




కొంతమంది ఉపాధ్యాయులు డబ్బులు ఇచ్చి నగరం నడిబొడ్డున పాఠశాలకు బదిలీ చేయించుకున్నారని,అక్రమ బదిలీలకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడంతో ఏ పలుకుబడి లేని ఉపాధ్యాయులు నష్టపోతున్నారని,దీనిపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టి ఉపాధ్యాయులు చెల్లించిన డబ్బులు తిరిగి చెల్లించే విధంగా అలాగే మాజీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విద్యాశాఖ అధికారులపై త్వరితగతిన విచారణ చేసి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వెంకటరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.విలేకరుల సమావేశంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కాంద్రేగుల సత్యనారాయణ పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ జాతరలో పాల్గొన్న బత్యాల



రాజంపేట/రైల్వే కోడూరు.జూన్ 13. (తరణం ప్రతినిధి)రైల్వేకోడూరు పట్టణంలోని కొత్తకోడూరులో శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా గురువారం స్థానికుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.అనంతరం చెన్నంశెట్టి కుమార్ ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు మాజీ ఉపసర్పంచ్ నార్జాల హేమరాజ్, మాజీ వార్డ్ మెంబర్ వడ్డిపల్లి ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ గద్దల చిన్నయ్య, రామకృష్ణ, ఎస్సీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మంద శ్రీనివాసులు, తాళ్లపాక మోహన్, చిన్నా ఇంకా పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# కొత్త బోయినపల్లె హై స్కూల్లో మిషన్ లైఫ్ లో భాగంగా సేవ్ వాటర్ సేవ్ ఎనర్జీ

రాజంపేట. జూన్.13(తరణం ప్రతినిధి) కొత్త బోయినపల్లి హైస్కూల్లో మిషన్ లో భాగంగా సేవ్ వాటర్ సేవ్ ఎనర్జీ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు నిర్వహించారు. నీటిని ఆదా చేయడం వల్లశక్తి ఆదా అవుతుందనీ, మీ ఇంటికి నీటిని ఫిల్టర్ చేయడానికి, వేడి చేయడానికి మరియు పంప్ చేయడానికి శక్తి అవసరమని ప్రధానోపాధ్యాయురాలు భారతి అన్నారు.అన్న మయ్య జిల్లా రాజంపేట మండలం కొత్త బోయినపల్లె యస్ జె.యస్. యం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం మిషన్ లైఫ్ రోజు వారీ కార్యక్రమాలలో భాగంగా సేవ్ వాటర్ సేవ్ ఎనర్జీ పై చెట్లునాటి,చిత్రలే ఖన పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ నీటి వినియోగాన్ని తగ్గించడం వల్ల మీ కార్బన్ పాదముద్ర కూడా తగ్గుతుందనీ, తక్కువ నీటిని ఉపయోగించడం వల్ల మన పర్యావరణ వ్యవస్థల్లో ఎక్కువగా ఉంచబడుతుందనీ మరియు ఒట్టెర్స్, వాటర్ వోల్స్, హెరాన్లు మరియు చేపలు వంటి జంతువులకు చిత్తడి నేలల ఆవాసాలను అగ్రస్థానంలో ఉంచడంలో సహాయపడుతుందన్నారు.స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయురాలు శారద మాట్లాడుతూ నీటి–పొదుపు పద్ధతులను ఉపయోగించడం వల్ల మీ డబ్బు ఆదా అవుతుందనీ మరియుషవర్ల నదులు, బేలు మరియు ఈస్ట్యూరీల నుండి తక్కువ నీటిని మళ్లించవచ్చన్నారు.బయాలజీ ఉపాధ్యాయురాలు శ్రీ లతా మాట్లాడుతూ ఇంట్లో శక్తిని ఆదా చేయడం అనేక కారణాల వల్ల ముఖ్యమైనదనీ, ఇది మీ నెలవారీ బిల్లులపై డబ్బు ఆదా చేయడంలో మీకు సహాయపడటమే కాకుండా, భవిష్యత్ తరాలకు మరింత



స్థిరమైన ప్రపంచాన్ని సృష్టించేందుకు కూడా ఇది సహాయపడుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యా యులు టి.యం.డి. షఫీ,పి.శివయ్య, పి.జనార్దన్, దండుసుబ్బారెడ్డి, యస్.వి. రామ రాజు, యన్. అమరావతి, ఏ. శివ ప్రసాద్, యస్.ప్రభాకర్ రావు, పి.యల్. యన్.వి. ప్రసాద్ రావు, పి.డి.యం. ఈశ్వర్ నాయక్, పి.విజయ బాస్కర్, యం.రెడ్డి బాబు, బి. శేషగిరి, దార్ల శ్రీనివాసులు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

14.06_Thur-Tharanam 1-8.qxd 6/13/2024 8:43 PM Page 8



# మెగా డీఎస్సీపై బాబు తొలిసంతకం- నిరుద్యోగుల మోమున ఆనందం

### -టిఎన్ఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్.

కడప, చిన్న చౌక్, జూన్ -13-(తరణం విలేఖరి)-మెగా డీఎస్సీపై తొలిసంతకంచేసి ఇచ్చినమాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ కడప జిల్లా టీఎన్ఎస్ఎఫ్, నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కడప నగరం సంధ్యా సర్కిల్ వద్ద ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఎన్నికల నేపథ్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపై తొలిసంతకం చేస్తానన్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు హామీఇచ్చి అధికారంచేపట్టిన మరుక్షణమే డీఎస్సీ పై మొదటి సంతకం చేయడంపట్ల టిఎన్ఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షులు బొజ్జ తిరుమలేష్, ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్రఅధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్, తెలుగు యువత రాష్ట్ర ప్రధానకార్యదర్శి కర్నాటి అమర్నాథ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బొజ్జ తిరుమలేష్, డి. ఎం. ఓబులేసు యాదవ్, కర్నాటి అమర్నాథ్ రెడ్డి లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2024 ఎన్నికల హామీల్లో భాగంగా మొదటి సంతకం డీఎస్సీ నోటిఫికేషన్ పై చేస్తానని ఇచ్చిన మాటప్రకారం బాధ్యతలు తీసుకున్న మరుక్షణమే 16,347 టీచర్ పోస్టులు భర్తీచేసేందుకు మెగా డీఎస్సీ ఫైల్ పై సంతకం చేయడం శుభపరిణామం అన్నారు. గడిచిన 5 సంవత్సరాల కాలంలో జగన్ నిరుద్యోగ యువతను మోసాగించారని చంద్రబాబు ఇచ్చినమాట నిలబెట్టుకునే నైజంఉన్న నాయకుడని కొనియాడారు. చంద్రబాబు విద్యార్థులకు, యువతకు దిశానిర్దేశం



చేయగలిగిన ఒక విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, టిడిపి నాయకులు, జఫన్యా విద్యాసంస్థల అధినేత పండిట్ డేవిడ్, జిల్లా కార్యదర్శి పోలిరెడ్డి, అఫ్జల్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు లోకేష్, ఫరీద్, మహేష్, నవీన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబును కలిసేందుకు వివాదాస్పద అధికారుల ప్రయత్నాలు



అమరావతి: జూన్ 13. (తరణం బ్యూరో)ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు క్యూ కట్టారు. గత ప్రభుత్వ హయాంలో వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్న అజయ్ జైన్, శ్రీలక్ష్మి, పీఎస్ఆర్ ఆంజనేయులు, సునీల్ కుమార్, కేవీవీ సత్యనారాయణ తదితరులు..చంద్రబాబు రాగానే సచివాయలం మొదటి బ్లాక్ వద్దకు పరుగులు పెట్టారు. గతంలో ఆయనకు వ్యతిరేకంగా అజయ్ జైన్.. సీఐడీకి స్టేట్‌మెంట్ ఇచ్చారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా కుట్రలు పన్నిన నాటి ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేసిన పీఎస్ఆర్ ఆంజనేయులు పూర్తి స్థాయిలో సహకరించారనే అభియోగాలు ఉన్నాయి.జగన్, సీఎంవో అధికారులతో కుమ్మక్కై పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన శ్రీలక్ష్మిపై ఆరోపణలున్నాయి. ఆర్థికశాఖలో భారీగా అవకతవకలకు పాల్పడ్డారని కేవీవీ సత్యనారాయణపై అభియోగాలున్నాయి. వివాదాస్పద అధికారులు చంద్రబాబును కలిసేందుకు ముఖ్యమంత్రి కార్యాలయం అనుమతించకపోవడంతో వెనుదిరిగినట్టు సమాచారం. కాసేపట్లో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో సీఎం సమావేశం కానున్నారు.

# మెగా డీఎస్సీపై చంద్రబాబు తొలి సంతకం.. 16,347 పోస్టులు

వెలగపూడి: జూన్ 13 (తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు () గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4.41 గంటలకు సచివాలయం మొదటిబ్లాక్‌లోని తన ఛాంబర్‌లో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం హోదాలో సచివాలయానికి వచ్చిన చంద్రబాబుకు వివిధశాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు ఘన స్వాగతం పలికారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు.. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి మెగా డీఎస్సీ దస్త్రంపై సీఎం మొదటి సంతకం చేశారు. (కేటగిరిల వారీగా పోస్టుల వివరాలు: ఎస్‌జీటీ : 6,371బీ పీఈటీ : 132బీ స్కూల్ అసిస్టెంట్స్: 7725బీ టీజీటీ: 1781బీ పీజీటీ: 286బీ ప్రిన్సిపల్స్: 52) ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు ఫైల్‌పై రెండో సంతకం,



సామాజిక పింఛన్లు రూ.4వేలకు పెంపు దస్త్రంపై మూడో సంతకం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగు, నైపుణ్య గణనపై ఐదో సంతకం చేశారు.

# సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన రాజధాని రైతులు



అమరావతి: జూన్ 13. (తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాజధాని రైతులు ఘన స్వాగతం పలికారు. గురువారం సాయంత్రం ఉండవల్లిలోని తన నివాసం నుంచి వెలగపూడి సచివాలయానికి బయల్దేరిన చంద్రబాబుకు సీడ్ యాక్సెస్ రోడ్‌లో దారి పొడవునా పూలు చల్లి అఖండ స్వాగతం పలికారు.అమరావతికి మళ్లీ మంచి రోజులు వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. క్రేన్ సాయంతో భారీ గజమాల వేసి తమ అభిమానం చాటుకున్నారు. చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు రాజధాని రైతులు భారీగా తరలివచ్చారు. దారి పొడవునా రైతులకు అభివాదం చేస్తూ సీఎం ముందుకు సాగారు

# కళ్లు మూసుకుంటే ఐదేళ్లు అయిపోయాయి..'

### జగన్ కామెంట్స్ వైరల్

అమరావతి: జూన్ 13. (తరణం బ్యూరో)అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైఎస్ జగన్ మాట్లాడుతున్న తీరు చూసి, అందరూ నవ్వుకుంటున్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా అయితే, మామూలుగా ట్రోలింగ్ చేయడం లేదు.తాజాగా వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీలతో తన క్యాంపు కార్యాలయంలో జగన్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడిన మాటలు విని అక్కడున్నవారే ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.ఈ సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. "ప్రజల మన్ననలు పొందిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాం. ఈ ఎన్నికల్లో ఏమైందో తెలియదు. కళ్లు మూసుకుంటే ఐదేళ్లు అయిపోయాయి. మళ్లీ 2024 నుంచి 2029 వరకు కళ్లు మూసుకుంటే ఎన్నికలు వచ్చేస్తాయి. మనం గుర్తు పెట్టుకోవాల్సిన అంశం ఏమిటంటే.. సినిమాలో ఫస్ట్ ఆఫ్ మాత్రమే అయింది" అని జగన్ అన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.'అలా కళ్లు మూసుకుని ఐదేళ్లు గడపబట్టే, పాలన లేక ఆంధ్రప్రదేశ్ మటాష్ అయిపోయింది', 'కళ్లు మూసుకుంటేనే మీకు 11 సీట్లు వచ్చాయి', 'ఐప్యాక్ స్క్రిప్ట్ లేకపోతే మాటలు ఇలాగే ఉంటాయి', '2049 వరకూ కళ్లు మూసుకుని ఉండాలి', 'అన్నా నువ్వు నిజంగానే సీఎంగా చేశావా', '2060 వరకూ కళ్లు తెరవద్దు అన్నా', 'మేమూ అదే చెప్పాం సర్.. మీరు ఇక కళ్లు మూసుకుని ప్రశాంతంగా పడుకోండి',



'కళ్లు మూసుకోవడం కాదన్నా, ఎందుకు ఓడిపోయామో కళ్లు తెరిచి బూతులు మాట్లాడకుండా పోరాటం చేయండి', 'పవర్.. పవర్.. పవర్.. వచ్చే ఎన్నికల గురించి ఇప్పుడే మాట్లాడుతున్నావా జగనన్నా. అవి వచ్చేలోపు ప్రజలకు ఏం చేయాలో దాని గురించి ఆలోచించవచ్చు కదా' అంటూ కామెంట్లు, మీమ్స్‌తో నెటిజన్లు విరుచుకుపడుతున్నారు.

# పిన్నెల్లి ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ మరోసారి వాయిదా




అమరావతి: జూన్ 13 (తరణం బ్యూరో)వైకాపా నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం సహా మరో నాలుగు కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను హైకోర్టు ఈనెల 20కి వాయిదా వేసింది.అరెస్టు నుంచి పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి రక్షణ కల్పిస్తూ హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులు జూన్ 20 వరకు పొడిగిస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

# రాష్ట్రవ్యాప్తంగా మహిళా శక్తి క్యాంటీన్లు:

### సీఎస్ శాంతికుమారి

హైదరాబాద్: జూన్ 13. (తరణం బ్యూరో)రాష్ట్రంలో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 150 మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామన్నారు.గ్రామైక్య సంఘాలకు వీటి నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. కలెక్టరేట్లు, దేవాలయాలు, బస్టాండ్లు, పారిశ్రామిక, పర్యాటక ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.బెంగాల్‌లోని దీదీ కా రసోయ్, కేరళలోని క్యాంటీన్లపై ఇప్పటికే అధ్యయనం



చేసినట్లు సీఎస్ వివరించారు. వీటి నిర్వహణపై మహిళా సంఘాలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ మేరకు వివిధ శాఖల అధికారులతో సీఎస్ సమీక్ష నిర్వహించారు. మహిళ శక్తి క్యాంటీన్ల పనితీరు, నిర్వహణ, అవసరమైన స్థలం తదితర వివరాలతో రోడ్ మ్యాప్ తయారు చేయాలని గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్ శాఖ కమిషనర్‌ను సీఎస్ ఆదేశించారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.